





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు 8


మూల నక్షత్రం సందర్భంగా

# పటిష్ట ఏర్పాట్లు

- 24 వ తేదీ నుంచి రోజూ లక్ష దాటుతున్న భక్తుల సంఖ్య
- భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బలగాలు
- సోమవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దుర్గగుడి ఈవో శీనా నాయక్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్:** జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూల నక్షత్రం రోజున దర్శన ఏర్పాట్ల పై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దుర్గగుడి ఈవో శీనా నాయక్‌తో కలసి ఆదివారం మీడియా తో మాట్లాడారు. మిగతా 2లో...



## అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తజనం

7

కనకదుర్గమ్మ చల్లని ఆశీస్సులతో..

## అభివృద్ధిపథంలో ఏపీ

2 లో





వివరాలు 8లో

## క్రీస్తు చూపిన మార్గంలోనే నడవాలి



## సెల్ ఫోన్తో బిజీబిజీ

- పిల్లల్లో పెరిగిన స్మార్ట్ ఫోన్ వ్యసనం?
- డి అడిక్షన్ సెంటర్లకు పెరుగుతున్న గిరాకీ?
- సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడానికి... ఉపయోగం.. కానీ?
- యూట్యూబ్ సోషల్ మీడియా తదితర సైట్ ల ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న యువత?

(కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్, మేజర్ న్యూస్) ● 6లో..

## సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా

- పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- మంత్రి దుర్గేష్ కళాప్రేమికుడు అని కొనియాడిన నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** కలాన్ని ఆయుధంగా వాడుకొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపిన వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఎన్టీఆర్ కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏపీ భాషా మిగతా 2లో...

# కనకదుర్గమ్మ చల్లని ఆశీస్సులతో అభివృద్ధిపథంలో ఏపీ





**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్:** విజయవాడ కనక దుర్గమ్మ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంపైనా, విజయవాడ నగర ప్రజలపైనా కనక దుర్గమ్మ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనక దుర్గమ్మవారికి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి మంత్రి సవిత ఆదివారం పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవితను అర్చకులు వేదాశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. లక్షలాదిగా తరలొస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా దేవస్థానం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. కనక దుర్గమ్మ చల్లని దీవెనలతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు.



రాష్ట్రంపైనా, విజయవాడ నగర ప్రజలపైనా కనక దుర్గమ్మ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని మంత్రి ఆకాంక్షించారు.

**అమ్మవారి ఉచిత దర్శనం..** లక్షలాదిగా తరలొస్తున్న భక్తులకు అమ్మవారి ఉచిత దర్శనం కల్పిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆదివారం నుంచి దసరా ఉత్సవాలు ముగిసేవరకు ఉచిత దర్శనాలకు అనుమతిచ్చారన్నారు. అమ్మవారి దర్శనానికి స్త్రీ శక్తి పథకం ఎంతో దోహదం చేస్తోందని, సుదూరం నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇంద్రకీలాద్రికి చేరుకుంటున్నారని మంత్రి సవిత తెలిపారు.

**ఏర్పాట్లు భేష్...** కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మంత్రి సవిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. ఏర్పాట్లు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లన్నీ భేషుగ్గా ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తంచేశారు. కొండపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను మంత్రి సవిత పరిశీలించారు. ఏయే మందులు అందుబాటులో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. భక్తుల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వైద్య ఆరోగ్య సిబ్బందని మంత్రి సవిత ప్రశంసించారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన మంత్రి సవితకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఏడో రోజు ఆదివారం అమ్మవారు శ్రీమహాచండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

# మూల నక్షత్రం సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)



గడచిన నాలుగు రోజుల నుంచి ప్రతిరోజు లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని చెప్పారు. ఈరోజు లక్షన్నర వరకు భక్తులు రావచ్చని తెలియ జేశారు. ఈరోజు రాత్రి 9 గంటల వరకే భక్తులను క్యూ లైన్ లోకి అనుమతి స్తామని చెప్పారు. రాత్రి 11 గంటల తర్వాత క్యూలైన్లో నిలబడే భక్తులు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారిని రేపు దర్శించుకుంటారని తెలిపారు. కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగిందని, రెండవ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని తెలిపారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, స్నానానికి నదిలో దిగడం వంటివి చేయవద్దని చెప్పారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.... ఎన్నడూ లేని విధంగా అమ్మవారి దర్శనానికి భక్తులు విచ్చేస్తున్నారని తెలిపారు. సహజంగా రోజుకు 70 నుంచి 80000 ఉండే భక్తుల సంఖ్య ఇప్పుడు లక్ష దాటిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం దీనికి కారణం కావచ్చు అని అన్నారు. 36 కంపార్ట్మెంట్లన్నీ భక్తులతో నిండినట్లు చెప్పారు. పెరిగిన భక్తుల రద్దీ నేపథ్యంలో అదనంగా ఏపీ ఎస్పీ ప్లటూన్లను రప్పిస్తున్నామని, రోప్ పార్టీలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మొత్తం భక్తులలో విఐపి ల సంఖ్య రెండు శాతం మాత్రమేనని చెప్పారు. సోమవారం విఐపి పాసులు జారీ చేయడం లేదని చెప్పారు. భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా రేపు ట్రాఫిక్ ను మళ్లిస్తున్నట్టు చెప్పారు. దుర్గగుడి ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ.. సోమవారం రెండు లక్షల మంది అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని చెప్పారు. కుంకుమార్చన, శ్రీ చక్ర నవార్చన వంటి ప్రత్యేక పూజలు చేయించుకునేవారి కోసం భవాని ఘాట్, గాంధీ మ్యూజియం నుంచి వాహనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 7 నుంచి 8 మధ్య ఆ వాహనాలలోనే దేవస్థానానికి రావాలని, ఇతర వాహనాలను అనుమతించమని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం మూడున్నర నుంచి నాలుగున్నర గంటల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. భక్తులకు కోరినన్ని లడ్డూలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# నది పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఆదివారం విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుండి 6 లక్షల పైచిలుకు వరద నీటిని విడుదల చేయడంతో రెండవ ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. దీనితో కృష్ణమ్మ సముద్రుడి వైపు పరుగులు పెడుతుంది మండల పరిధిలోని పులిగడ్డ ఆక్విడక్ట్ వద్ద వరద తీవ్ర రూపం దాల్చింది దీనితో మండలంలోని నదీ పరివాహ ప్రాంతాలైన పులిగడ్డలోని పల్లెపాలెం పాతకోట అవనిగడ్డలోని వసుమట్ల మండల పరిధిలోని పాత ఎడ్లంక దక్షిణ చిరువోలు లంక లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి కృష్ణా నదిలోకి ఈత, వేటకు వెళ్లడం లాంటివి చేయకూడదు అన్నారు. సురక్షిత ప్రాంతాలకు తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని తాసిల్దార్ నాగమల్లేశ్వర పిలుపునిచ్చారు.

# సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా



(మొదటిపేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. నవయుగ కవి చక్రవర్తి జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం కోసం కృషి చేస్తున్న డా. కనకదుర్గ ప్రసాద్ రావు, డా. పాలపర్తి శ్రీధర్,మీసాల లక్ష్మణ్, పొట్లూరి హరికృష్ణ, కె.గురువమ్మలకు కవికోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా 2025 పేరిట ఒక్కొక్కరికి 50 వేల రూపాయల నగదు పురస్కారాలను మంత్రి దుర్గేష్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. పద్మశ్రీ, పద్మభూషణ్ ల కన్నా గుర్రం జాషువా అవార్డులు పొందడం గొప్ప విషయంగా భావించాలన్నారు. అంతకుముందు సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుర్రం జాషువా చిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన విశ్వనరుడు పుస్తకాన్ని,కళా రత్న డా. పాలపర్తి శ్రీధర్ రచించిన ముక్తామణి పద్యశతకం పుస్తకాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. అదేవిధంగా డిసెంబర్ 27, 28 తేదీల్లో జరిగే ప్రపంచ తెలుగు కవుల మహాసభల పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని తన పాండిత్యంతో పరవశింపజేసిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. అలాంటి విశ్వనరుడు పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భావితరాలకు మహాకవి గుర్రం జాషువా గొప్పతనాన్ని తెలపాల్సిన అవసరాన్ని వివరించారు. ఒక ఒరవడిలో కొట్టుకుపోతున్న సాహిత్యాన్ని మలుపుతిప్పి పేదవాడి ఆకలి, అస్పృశ్యత, పేదరికం, కుల వివక్షతపై కలాన్ని చూపించాలన్న వ్యక్తి జాషువా అన్నారు. జాషువా చిన్నతనం, విద్యాభ్యాసంలో ఎదుర్కొన్న సమస్యలను వెల్లడించారు. సుకవి ప్రజల నాలుకలపై జీవిస్తారనడానికి జాషువానే నిదర్శనమన్నారు. జాతికి అందించిన అద్భుత పద్యాలు, నాటకరంగంలో చూపించిన చొరవ గొప్పది అన్నారు. తెలుగు నాటకం బతికి ఉన్నంత కాలం జాషువా పేరు నిలబడి ఉంటుందన్నారు. గుర్రం జాషువా ప్రాతఃస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాషువా రచించిన గబ్బిలం, ఫిరదౌసి, విశ్వనరుడు తదితర సామాజిక చైతన్యాన్ని రగిలించిన కవిత్వాలను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా రచించిన రుక్మిణి కళ్యాణం మొదలుకొని చిదానంద ప్రభాతం, కుశలవోపాఖ్యానం, కోకిల, సంసార సాగరం, గిజిగాడు, అఖండ గౌతమి, స్మశాన వాటిక, ఆంధ్రభోజుడు, కాంది శీకుడు, తెరచాటు, క్రీస్తు చరిత్ర తదితర రచనలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. గుర్రం జాషువా నడయాడిన శాసనమండలి నుండే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని మంత్రి దుర్గేష్ గుర్తుచేసుకున్నారు. భావితరాలకు గుర్రం జాషువా భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గుర్రం జాషువా హరిశ్చంద్ర నాటకంలో రాసిన అద్భుత పద్యాలు మనసును కదిలిస్తాయన్నారు.ఆయన హృద్యమైన కవితాధోరణికి సలామ్ అన్నారు. మహానుభావుడు గుర్రం జాషువాను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ గొప్ప కవి గురించి ఈ తరానికి తెలియకపోవడం బాధాకరం అన్నారు. కవిత్వం అంటే సమాజాన్ని మార్చే ఆయుధం అని నమ్మిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. సామాజిక రుగ్మతలను కలంతో రూపుమాపిన వ్యక్తి గుర్రం జాషువా అని కొనియాడారు.గబ్బిలం అనే కవిత్వం ద్వారా కుల,మత విద్వేషాలను పారద్రోలిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. విశ్వనరుడు అనే పుస్తకాన్ని ఆదర్శంగా తీసుకొని సాగుతున్న వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పేదరికం,మతబేధాలు తనను గొప్పకవిగా తీర్చిదిద్దాయన్న గుర్రంజాషువా మాటలను తేజస్వి ప్రస్తావించారు. రాష్ట్రంలో పుట్టిన ఎంతో మంది మహనీయుల గురించి ఈ తరానికి తెలపాల్సిన అవసరాన్ని వెల్లడించారు. మంత్రి కందుల దుర్గేష్ కవులు, కళాకారులకు గుర్తింపు



తెచ్చేందుకు అహర్నిశలు పనిచేస్తున్నారని కొనియాడారు. నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ సామాన్య మనుషులకు సైతం అర్థమయ్యే రీతిలో రచనలు చేసిన వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. మంత్రి దుర్గేష్ కళాప్రేమికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఓ కళాప్రపూర్ణుడా జాషువా కవీంద్రుడా అందుకో వందనం అంటూ మహాకవి గుర్రం జాషువాపై ఆలపించిన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.అదే విధంగా పురస్కార గ్రహీతలు కవికోకిల గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన ప్రస్థానాన్ని, కవిత్వాన్ని, సాహిత్య పాండిత్యాన్ని తమదైన శైలిలో వివరించారు.సామాజిక స్థితిగతులను కవిత్వంగా మార్చిన వ్యక్తి కవి గుర్రం జాషువా అని పేర్కొన్నారు. అక్షరాలనే అస్త్రాలుగా మార్చి అక్షరాలతో యుద్ధం చేయవచ్చని నిరూపించిన కవి గుర్రం జాషువా అన్నారు. పశువుల కాపరి నుండి ప్రపంచాధినేత వరకు పాడుకునే శైలిలో కవిత్వం రాసిన మహోన్నత మనిషి గుర్రం జాషువా అన్నారు. చీత్కారాల నుండి సత్కారాలు పొందే స్థాయికి ఎదిగిన వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. కోట్లు సంపాదించిన కవులు లేరు కానీ కోట్లాది హృదయాలు గెలిచిన కవులు కోకొల్లలు ఉన్నారన్నారు. ప్రతి సందర్భంలో కళాత్మకంగా మాట్లాడే సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వాగ్ధాటిని పలువురు కొనియాడారు.గుర్రం జాషువా విధానాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించిన రమణను మంత్రి దుర్గేష్ అభినందించారు. కార్యక్రమంలో సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు, ఎన్టీఆర్ కలెక్టర్ జి. లక్ష్మీశ, నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ అధికారులు సుమన్, శ్రీనివాస్, ప్రముఖ రంగ స్థల, సినీ నటుడు మీసాల లక్ష్మణ్, నంది అవార్డు గ్రహీత డా. కనకదుర్గా ప్రసాద్ రావు, పదేళ్లుగా జాషువా కవిత్వాన్ని ప్రజల్లో ఉంచిన కత్తి గురువమ్మ, 45 ఏళ్లుగా తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్న డా. శ్రీధర్, జాన పద కళల అకాడమీ మాజీ ఛైర్మన్, సహస్ర కవితా సంకలనం చేసిన పొట్లూరి హరికృష్ణ పాల్గొన్నారు.

# అవనిగడ్డలో డయేరియా కలకలం

## ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన మండలి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పరిసర ప్రాంతాలలో డయేరియా లక్షణాలు కనిపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఆదివారం స్థానిక 7,8 వార్డులలో 8 మంది డయేరియా కు గురై అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దీనితో ఒకసారి గా ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు మూడు రోజుల నుండి ఆ ప్రాంతంలో డయేరియా సోకినట్లు రోగులు చెబుతున్నారు ఇప్పటికే 8 మంది వైద్యశాలలో చికిత్స పొందుతుండగా దీనికి సంబంధించి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో ప్రత్యేక చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు ముఖ్యంగా ఇంటింటా సర్వే నిర్వహించి డయేరియా కు కారణాలను కనుగొనవలసి ఉంది దీనిపై వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని ఆదివారం ఉదయం క్లోరినేషన్ చేయించడం జరిగిందన్నారు. అయితే పంచాయతీ వారు విడుదల చేసే నీటి ద్వారానే డయేరియా వ్యాపించిందని అనుమానాలు వైద్యులు వ్యక్తం చేస్తున్నారు. ఒక రెండు కేసులు విజయవాడకు చికిత్స నిమిత్తం తరలించినట్లు కూడా చెప్పారు. దీనితో పంచాయతీ వారు బ్లీచింగ్ చల్లి సానిటేషన్ చేసినట్లు తెలిపారు. అయితే ఇది సరిపోదని ఇంకా పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా డయేరియా కేసులు ఉన్నాయేమో పరిశీలించవలసిన అవసరం ఉంది. దీనితో త్రాగు నీటిని టెస్టింగ్ కి పంపినట్లు డాక్టర్ రియాజ్ తెలిపారు. మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామానికి చెందిన వారు కూడా ముగ్గురు డయేరియా కు గురై వైద్య చికిత్స పొంది వైద్యశాల నుండి డిశ్చార్జి వెళ్లినట్లు తెలిపారు. కృష్ణా నదికి వరద తీవ్రత ఉధృతంగా వస్తుండగా అవనిగడ్డ గ్రామంలో డయేరియా వార్త కలకలం సృష్టించడంతో అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. డయేరియా ప్రభలన ప్రాంతాలలో రోడ్డుపైనే పశువుల ఎరువుల వ్యర్థాలు ఉండటంతో పాటు వాటితో కలిసి మురుగునీరు ప్రవహించడం కూడా కనిపించింది. పెంటకుప్పలను ఆ ప్రాంతం నుంచి తరలించాల్సిన బాధ్యత పంచాయతీ వారు తక్షణమే చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. తరచూ కురుస్తున్న వర్షాలు చిత్తడిగా మారిన నేలలు పశువుల ఎరువులతో కలిసి ప్రవహిస్తున్న నీరు అక్కడి వాతావరణం డయేరియా కేసులు పెరగడానికి ఎక్కువ అవకాశం కలిగిస్తుంది అందువల్ల అక్కడ ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు అదేవిధంగా పంచాయతీ కుళాయిల ద్వారా వచ్చే కలుషిత నీటిని ఆపేసి శుద్ధమైన తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు







**పామర్రు మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన ఆదివారం మండలంలోని పలు గ్రామాలలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పామర్రు లోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని శ్రీ సంతాన లక్ష్మి దేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి శ్రీ ధనలక్ష్మిదేవి అలంకారం చేశారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే స్థానిక బుచ్చమ్మ ఆశ్రమంలో అమ్మవారికి మంగళ గౌరీ దేవి అలంకారం చేశారు. ఆలయ అర్చకులు శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేత ప్రసాదాలు స్వీకరించారు.








## కొత్త రంగుల్లో సామ్సంగ్ గెలాక్సీ ఏ56 5జీ, గెలాక్సీ ఏ36 5జీ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, పండుగ సీజన్‌లో ట్రెండీ స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారుల కోసం గెలాక్సీ ఇ56 5జీ, గెలాక్సీ ఏ36 5జీకి యువతను ఆకట్టుకునే రంగులను జోడించినట్లు ప్రకటించింది. గెలాక్సీ ఏ56 5జీ ఇప్పుడు ఆసమ్ పింక్ రంగులో, గెలాక్సీ ఏ36 5జీ ఆసమ్ లైమ్ రంగులో అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందిస్తున్నాయి. గెలాక్సీ ఏ56 5జీ, గెలాక్సీ ఏ36 5జీతో, సామ్సంగ్ ఫ్లాగ్‌షిప్ పరికరాల నుండి అత్యంత ఇష్టపడే ఏఐ ఆవిష్కరణలను ప్రజాస్వామ్యీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పరిమిత కాలం వరకు, కస్టమర్‌లు గెలాక్సీ ఏ56 5జీ, గెలాక్సీ ఏ36 5జీపై జీరో డౌన్ పేమెంట్, జీరో వడ్డీ, జీరో అవాంతరాలను ఆస్వాదించవచ్చు.

## ప్రాజెక్ట్ క్షీర్‌సాగర్‌ను ప్రారంభించిన అబాట్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలో పెరుగుతున్న పోషక ఉత్పత్తుల డిమాండ్‌ను తీర్చడంలో సహాయ పడటానికి, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సంస్థ అబాట్, అధిక నాణ్యత గల పాల సరఫరా చాలా అవసరమని గుర్తించింది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, 2022లో అబాట్ అంతర్జాతీయ లాభాపేక్షలేని సంస్థ టెక్నోసర్వ్ భాగస్వామ్యంలో "ప్రాజెక్ట్ క్షీర్‌సాగర్"ను ప్రారంభించింది. ఈ దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమం భారతదేశంలోని పాడి రైతులకు మద్దతు ఇవ్వడమే కాకుండా, వారి జీవనోపాధిని మెరుగుపరచడం, స్థిరమైన ముడి పాల సరఫరా గొలుసును ఏర్పరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అబాట్ పోషక ఉత్ప త్తులపై ఆధారపడే భారతీయ రైతులు, కుటుంబాల జీవితాల్లో ఈ కార్యక్ర మం చూపిస్తున్న సానుకూల ప్రభావాన్ని పంచుకుంటుంది. మహారాష్ట్ర, ఆం ధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుల్లో ప్రారంభించబడిన ప్రాజెక్ట్ క్షీర్‌సాగర్, బ్యాంకు ఖాతాలను తెరవడానికి, ఉపాధి అవకాశాలను కొనసాగించడానికి, వారి వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఆర్థిక అక్షరాస్యత, పాడి పరిశ్రమ నిర్వహణ ఉత్తమ పద్ధతుల్లో శిక్షణ పొందడంలో రైతులకు సహాయం చేయడం ద్వారా వారిపై పెట్టుబడి పెడుతుంది.

## పంట నమోదు పై సమీక్షా సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ ఏడి సునీల్



పమిడిముక్కల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చోరగుడి రైతు సేవా కేంద్రంలో గన్నవరం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్ పంట నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రానికి వచ్చి తమ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇందుకోసం మైకు ప్రకటనల ద్వారా కూడా రైతులకు సమాచారం అందజేశారు. గ్రామాలలో వ్యవసాయ సహాయకులు కూడా రైతులను చైతన్యపరిచి పంట నమోదు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారికి వివరించి తప్పనిసరిగా పంట నమోదు చేయించుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## మానసిక ఒత్తిడిని అధిగమించాలంటే దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క మానసిక ఒత్తిడి ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న "ఫిట్ ఇండియా" కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు ఏఆర్ పోలీస్ పెరేడ్ మైదానంలో సిబ్బందితో యోగ సాధన చేయించడం జరిగింది.నిరంతర యోగ సాధన చేయడం వలన మానసిక ఒత్తిడిని అధిగమించడమే కాక నూతన ఉత్తేజం సొంతమవుతుందని, దానివలన మరింత ఉత్సాహంగా విధులు నిర్వర్తించగలమని సిబ్బందికి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 29వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసు కోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వా రి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమ నించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## కవి కోకిల పద్మ విభూషణ్ పద్య పాదూషా జాషువా....డా.చింతలపాటి మురళీకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కవి కోకిల పద్మ విభూషణ్ జాషువా పద్య పాదుషా అని సిరికవి, వాంఙ్మయి వ్యవస్థాపకులు డా.చింతలపాటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో జాషువా జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీకృష్ణ మాట్లాడుతూ జాతి కుల మతాలకు అతీతంగా తెలుగు పద్య శిల్పాన్ని మలచిన కవి శిఖామణులలో జాషువా అగ్రగామి అని అన్నారు. జాషువా తాను తీసుకున్న అంశాలను శిల్ప దృష్టితో రమణీయంగా తీర్చిదిద్ది చిరస్థాయిగా నిలిచారన్నారు. స్మశాన వాటికను వర్ణించినా శిశువును తీర్చిదిద్దినా రాజు–కవి వర్ణన చేసినా ఆయన ప్రజల గుండెల్లో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. జాషువా రచనలలోని పద్యాలను తీయంగా హృద్యంగా వినిపించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సాహితీ మిత్రులు అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సమాజానికి దిశా నిర్దేశించేసి సక్రమ మార్గంలో నడిపించేది కవులు రచయితలేనన్నారు.పరిషత్ అధ్యక్షుడు కార్మూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జాషువా రచనలలో ఆధ్యాత్మిక భావం కూడా గోచరిస్తుందన్నారు. తొలుత జాషువా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ, పరిషత్ కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, పాఠకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మూల నక్షత్రం రోజున మరింత అప్రమత్తంగా ఉండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మూల నక్షత్రం రోజున మరింత అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోపం లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ తరఫున త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, చెప్పుల స్టాండ్లు, సామాన్లు భద్రపరచు ప్రదేశాలలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదివారం టెలికాన్ఫరెన్స్లో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మూల నక్షత్రం రోజున అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున, ప్రత్యేకంగా మూల నక్షత్రం, మరుసటి రోజు పనిచేయుటకు అదనంగా 300 మందికి దసరా విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు, షిఫ్ట్ కి 100 చెప్పు నా మూడు షిఫ్టులో పనిచేస్తున్నారని, భక్తులకు ఎటువంటి లోపం లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ తాగునీరు, మరుగుదొడ్లు, ఉచిత చెప్పుల స్టాండ్ ఏర్పాట్లలో సిబ్బందిని మరింత పెంచి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, 49 ప్రాంతాలలో వాటర్ బాటిల్స్ ను ఏర్పాటలలో ఎప్పటికప్పుడు స్టాక్ ని సిద్ధం చేసుకోవాలని, 19 ప్రాంతాలలోను 405 తాత్కాలిక మొరుగుదొడ్లను పరిశుభ్రంగా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించాలని, దేశ, విదేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు 1490 సిబ్బందితో 24 గంటలు మూడు షిఫ్ట్ లలో పారిశుద్ధ్య నిర్వాహణ, ప్రజల సౌకర్యార్థం 8 ప్రాంతాలలో ఉచిత చెప్పుల స్టాండ్లు, సామాన్లు భద్రపరచ ప్రదేశలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. వీఎంసి మెయిన్ ఆఫీస్ లో కమాండ్ కంట్రోల్లో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు నివేదికలను సేకరిస్తూ, మౌలిక సదుపాయాలలో ఎటువంటి అవసరమైన వెంటనే కంట్రోల్ రూమ్ ద్వారా అందేటట్టు 24 గంటలు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పనిచేస్తున్నారని, అంతేకాకుండా మోడల్ గెస్ట్ హౌస్ లో శాఖల సమన్వయంతో అక్కడ కూడా సిబ్బంది మరోవైపు పని చేయటానికి ఏర్పాట్లు చేశారని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

# రహదారికి మరమ్మత్తులు చేయాలి



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** గుంతల మయంగా మారిన రహదారికి వెంటనే మరమ్మత్తులు పనులు చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పానెం ఆనందరావు అన్నారు. ఏ కొండూరు అడ్డ రోడ్ నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు పనులు చేపట్టాలని సిపిఎం పార్టీ కొండూరు తండా శాఖ ఆధ్వర్యంలో గిరిజనులు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రోడ్డు గుంటలు పడి వాహనదారులు రాకపోకలు జరపటానికి నరక యాతన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన రోడ్డు వేయడం లేదన్నారు. ఏ కొండూరు అడ్డరోడ్డు నుంచి విసన్నపేట వైపు వెళ్ళటానికి వాహన చోదకులు ఈ దహదారిపై ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. సిఐటియుమండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఈ రహదారిపై ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం కొండూరు తండ శాఖా కార్యదర్శి బరోతు కేవల, పాల్తియా బద్దు, అంగోతు బాలాజీ, శివాజీ, జమ్మ, నెంబరు, బిచ్చాలు, భూక్యా కృష్ణ పలువురు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల శోభ







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో శోభాయమానంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం దసరా మహోత్సవాల్లో భాగముగా 7వ రోజు ఆలయాలలో అమ్మవారు వివిధ రూపాల అలంకరణలతో దర్శనం ఇస్తున్నారు. శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి దేవస్థానంలో అమ్మవారిని, అవనిగడ్డ లంకమ్మ అమ్మవారిని, 9వ వార్డులోని కనకదుర్గమ్మ తల్లిని, శ్రీ కంచి కామాక్షి అమ్మవారిని గంగాదేవి గా అలంకరించి భక్తుల దర్శనార్థం సిద్ధం చేశారు.మండల పరిధిలోని పులిగడ్డలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారినీ, వేకనూరు గ్రామంలోని ఉభయ ముక్తేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవార్లను చండీ దేవిగా అలంకరించి చండీ హోమం నిర్వహించారు. భక్తులు భారీగా తరలించి వచ్చి అమ్మవారినీ దర్శించుకుని హోమ ప్రాముఖ్యతను తెలుసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు మాదివాడ వారి కులదైవం అంకాలమ్మ అమ్మవారిని తుంగల వారి కులదైవం అయిన అమ్మగారమ్మ లను చండీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు గీతా మందిరంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారినీ వన దేవతాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.తొలుత తుంగల శ్రీనివాస పెరుమాళ్ళు, భోగాది అంకారెడ్డి ప్రసాదు దంపతులు పంచామృతాలతో రాజ్యలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక శ్రీ లక్ష్మీ లలిత సహస్రనామం సోత్రం పారాయణం చేయగా అర్చక స్వాములు భక్తులకు మంత్రపుష్పం తేజ ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు ఆలయ ధర్మకర్త ఎర్రం శెట్టి శ్రీ హరి బాబు స్వయంగా పర్యవేక్షించారు అర్చక స్వామి దివి నరసింహమూర్తి పంచామృతాలతో అభిషేకాలు చేసి కుంకుమ పూజలు నిర్వహించారు 3 వ వార్డులోని శ్రీ కోదండ రామాలయంలో తోట వెంకటకృష్ణ లావణ్య దంపతులు తోట నాగ కోటేశ్వరరావు లక్ష్మీ రమ్య సాయి దంపతులు శ్రీ గజలక్ష్మీదేవిగా అలంకారం చేసి ఆలయ పూజారి మల్లికార్జునరావు చే అష్టోత్తర పూజా కార్యక్రమం నిర్వహించారు మొత్తం మీద అమ్మవారి ఆలయాలలో దేవీ నామస్మరణ తో మారుమోగాయి ఈ సందర్భంగా దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో కళ్ళు మిరిమెట్లు గొలిగేలా అలంకరించారు.

# శ్రీమంగళగౌరీదేవి అలంకారంలో శ్రీకొండలమ్మ తల్లి







## శ్రీదేవీ శరన్నవరాత్రులలో హోమాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

## అన్నసమారాధనకు విరాళాలు ఆన్లైన్లో సమర్పించి, రశీదులు పొందాలన్న ఈఓ

**గుడ్లవల్లేరు సెప్టెంబరు 28 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ది.22.09.2025 నుండి 02.10.2025 వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవములులో భాగముగా ఆదివారం ఆశ్వయుజ శుద్ధ షష్టి తత్కాల సప్తమి సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వటం జరిగినది. ఈరోజు ఉదయం ప్రాతకాలార్చన, ఉ గం. 9ల నుండి శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, సమస్త మంగళకర ప్రాప్తికి, సౌభాగ్యానికి శ్రీ మంగళగౌరి మూల మంత్ర దుర్గా దేవి సూక్త హవనం చేసినారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగినవి. శ్రీకొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పర్యవేక్షించి కుంకుమ పూజ, హోమములో పాల్గొనినారు. ఈరోజు ఆదివారం కావడం వలన శ్రీ అమ్మవారి దేవస్థానమునకు భక్తులు అత్యధిక సంఖ్యలో అమ్మవారికి దర్శించుకొని పాల పొంగళ్ళు మ్రొక్కుబడులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం భక్తులు అందరికి ఉచిత ప్రసాదం వితరణ జరిగింది. ఉదయం 11.30 లకు శ్రీ విఘ్నేశ్వర ఆర్కెస్ట్రా, వేమవరం అర్కెస్ట్రా భజన, మధ్యాహ్నం 1.00 లకు శ్రీ సీతారామాంజనేయ భజన సమాజం, కంకటావ వారిచే భజన, మధ్యాహ్నం 3.00 లకు శ్రీ నటరాజ భక్తీ సంగీత గాన మాధురి సమాజం, పోలవరం వారిచే భజన కార్యక్రమము మధ్యాహ్నం గం.4.00 లకు శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం, రాజమహేంద్రవరం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, సాయంత్రం గం.5-30 ని.ల నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచహారతులు, మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగినవి. రాత్రి గం.8.30 లకు బాల నాగమ్మ నాటకం రాత్రి గం.9.30 లకు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మం జీవిత చరిత్ర (పూర్తి నాటకం) కార్యక్రమాలు జరిగినవి. ది.30.09.2025 దుర్గాష్టమి రోజున గ్రామోత్సవము, 30,000 మందికి పైగా జరుగు అన్నసమారాధన కార్యక్రమాలకు ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు అన్నసమారాధన కార్యక్రమము జరుగు ప్రదేశమును పరిశీంచి, ఏర్పాట్లను పర్యవేక్షించినారు. ది.30.09.2025 వ తేది జరుగు అన్నసమారధనకు గుడివాడ వాస్తవ్యులు లంక అరుణ కుమారి 900 కేజీలు బియ్యం సమర్పించినారు. ఈ అన్నసమారధన కార్యక్రమమునకు వస్తురూపేణ, ధానరూపేణ, విరాళములు ఇచ్చే భక్తులు రశీదు పొందవలసినదిగా కోరుటమైనది. సదరు అన్నసమారధన కార్యక్రమమునకు ఆన్లైన్ ద్వారా విరాళములు సమర్పించే భక్తులు ఇండియన్ బ్యాంకు ఎస్ బి అక్కౌంటు నెం.587422559, ఐఎఫ్ఎస్ సి ఐడిఐబి000వి049, నకు పంపవలసినదిగా కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు కోరారు. రేపు అనగాది: 29.09.2025వ తేది సోమవారం అమ్మవారికి శ్రీ సరస్వతి దేవి అలంకరణ జరుగును. ఉదయం గం.8.30 ల నుండి శ్రీ అమ్మవారికి సహస్ర నామార్చన, అనంతరము సకల విధ్యాభివృద్ధికి శ్రీ సరస్వతి మూల మంత్ర హవనములు జరుగును. ఉదయం గం.10.00 లకు విద్యార్ధిని, విధ్యార్ధులచే సామూహిక సరస్వతి పూజ, శ్రీ అమ్మవారి ప్రసాదము (పెన్ను, పుస్తకము) వితరణ జరుగును సాంస్కృతిక కార్యక్రమములు జరుగును.

### సహాయ కమిషనర్ చందనకు సత్కారం

ది.27.09.2025 శనివారం రాత్రి శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో హారతులకు ఐశేష భక్తజన సందోహం హాజరయ్యారు. మచిలీపట్నం ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ కరస్పాండెంట్, సహాయ కమిషనర్ చందన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, చైర్మన్ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.





# పెడన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**పెడన,మేజర్ న్యూస్:** ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం గౌరవ అధ్యక్షుడు నందం రవికుమార్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్, వై సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరుగగా నూతన అధ్యక్షుడిగా నారగాని గంగాధరరావు కార్యదర్శిగా తోకల సత్యనారాయణ నియామకం జరిగింది. ఈ మేరకు ఈ సమావేశ కార్యక్రమం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష సెక్రటరీలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాత్రికేయుల సమస్యలపై మాట్లాడుతూ సంవత్సరాల గడుస్తున్న పాత్రికేయుల సమస్యపై ఏ ప్రభుత్వము కూడా స్పందించడం లేదని ఇకపై స్పందించకపోతే ఉద్యమాలకు చేపడదామని నిర్ణయించారు. గన్నవరానికి చెందిన ప్రజాశక్తి విలేఖరి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే అటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు పాత్రికేయులకు ఒక ఇన్సూరెన్స్ పథకం కూడా ఉంటే ఆ కుటుంబానికి న్యాయం జరిగేది ఆ దిశగా ప్రయత్నం కొనసాగించాలని ఉంచాలని కోరారు. అంతేగాక జర్నలిస్టులను నివేసిన స్థలాలపై కూడా పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎండి మతీన్ ఖాన్,బట్టశంకర్, డి. రాంప్రసాద్, మురిపాక వెంకట్,సంకుల సురేష్, రౌతుల పైడిరాజు, పడమట సాగర్, ఊటుకూరి సుధీర్ గంజాల సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

## తలగడదీవి గ్రామంలో మండలి వెంకటకృష్ణ రావు విగ్రహానికి, బోగాది. బబ్బి ఆధ్వర్యంలో ఘన నివాళి



నాగాయలంక సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ : నాగాయలంక మండలం తలగడ దీవి, గ్రామపంచాయతీ పరిధి లోని మెయిన్ సెంటర్లో గల, దివిసీమ ఆశాజ్యోతి, మండలి వెంకట కృష్ణా రావు విగ్రహానికి 28వ వర్ధంతి సందర్భంగా తలగడదీవి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వర్రె శ్రీమన్నారాయణ,టీ. కొత్తపాలెం వాస్తవ్యులు, లేబాక. వెంకటేశ్వరరావు (కొండలు), బండ్రెడ్డి.హరి, ఎల్ కేర్ ల్యాబో రేటరి,పరీక్షా కేంద్రం నిర్వాహకులు, నడ కుదిటి.వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో, పూలమాలవేసి మండలి వెంకటకృష్ణ రావుకి శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ కార్యక్రమంలో,భోగాది బబ్బి,కైతేపల్లి. ఆనంద్, బర్రెంకల వాస్తవ్యులు, కొండలు ,మండలి.వెంకట కృష్ణ రావు,అభిమానులు, కూటమి నాయకులు పాల్గొని,కార్యక్రమాన్ని జయప్రదం చేసి నారు. అనం తరం ప్రసంగిస్తూ దివి సీమను రతనాల సీమగా మార్చిన మహానుభావుడు, దివిసీమఉప్పెన (1977)ఉప్పెన సందర్భముగా, దివి ప్రాంతా వాసులకు చేసిన సేవలను, తెలుగు భాషా సంఘం తరపున చేసిన సేవలు దివి ప్రాంత వాసులకు చేసిన,సేవలను, గుర్తుచేస్తూ, ఆయన చేసిన మానవతా హృదయంతో సంఘసేవ కార్యక్రమాలను కొనియాడారు.

## దివ్యాంగులకు చేయూత అందించడం మన బాధ్యత



**గన్నవరం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్:** దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా చేయూత అందించడం మన బాధ్యతని విజయవాడ వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్తంశెట్టి దుర్గా కిషోర్ అన్నారు. గన్నవరం మండలం బీబీ గూడెం చెందిన చిక్కవరపు నాగరాజు కి (అంధ దివ్యాంగుడు)వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్వయంగా వెళ్ళి నిత్యవసర వస్తువులు అందించారు. నిరంతరం దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ను దుర్గా కిషోర్ అభినందించారు. నిత్యవసర వస్తువుల అందించిన వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గా కిషోర్ కి నాగరాజు, నాగ ధరణి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహచండీ అమ్మ సేవలో మండల టీడీపీ అధ్యక్షులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం సున్నంపాడు గ్రామంలో రామాలయం సెంటర్లో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ వారు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, ఈరోజు ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు కమీటి సభ్యుల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు అమ్మవారు మహచండీ అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వెంకటేశ్వరరావు ప్రార్ధించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు యర్రబోలు నాగేశ్వరరావు, చీళ్ళ రమేష్, యమ ప్రసాద్, ముత్యాల సాంబశివరావు, యర్రబోలు వెంకటేశ్వరరావు, చట్టు నాగరాజు, తిరుమల శెట్టి నారయ్య, యర్రబోలు వెంకట నరసయ్య, పగడాల నాగేశ్వరరావు, ముత్యాల శ్రీనివాసరావు, యర్రబోలు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరి దేవిగా నేడు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** దేవదాయ ధర్మదాయ శాఖ, వారి ఉత్తర్వులు మేరకు యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, ముక్త్యాల గ్రామములో పావన కృష్ణానది తీరమున వేంచేసియున్న శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానములో నిర్వహించబడుచున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా భక్తులకు ఏడవ రోజు అనగా ది.28-09-2025 ఆదివారం శ్రీ భువనేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్నారని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి. లక్ష్మణా ఇందిరాదత్తు, వారి ప్రతినిధి రాంప్రసాద్. ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు



## డాక్టర్ నాగరాజు మాస్టారుకు జాషువా పురస్కారం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామానికి కి చెందిన తెలుగు రచయిత పండితులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు మాస్టారుకు గుర్రం జాషువా అవార్డును జాషువా జీవిత సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడలో అందుకున్నారు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారు ఈ పురస్కారాన్ని అందించారు తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డును అందించారు విజయవాడ లో సంస్థ సీఈవో డాక్టర్ యువి రత్నం సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఉషారాణి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు సాహిత్య సేవ చేస్తున్న సందర్భంగా ఇటీవల పలు అవార్డులను అందుకోవడం పట్ల పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు గ్రామస్తులు నాగరాజు మాస్టారును అభినందించారు

## ఆలయాల జీర్ణోద్ధారణకు 25 వేల విరాళం



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 28 మేజర్ న్యూస్ :** శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానాల జీర్ణోద్ధరణ కు కీ.శే. కంభంపాటి కోటేశ్వరరావు రంగనాయకమ్మ( హిందీ మేడం )ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు ప్రముఖ న్యాయవాది కంభంపాటి రవి పద్మజ లు 25000/- లు కమిటీ పెద్దలు వల్లభనేని వెంకట్రావు, కొసరాజు బాపయ్య చౌదరి, పొట్లూరి రవికుమార్, పోలవరపు వెంకట్రావు, వైపిసి ప్రసాద్, మూల్పూరి సుధాకర్, మురాల నరేష్ తదితరులకు అందజేసినారు.

## పులిగడ్డ షిరిడి సాయి మందిరం వద్ద భారీ అన్న సంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ శిరిడి సాయి మందిరం వద్ద 7 వేల మంది భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఆదివారం షిరిడి సాయిబాబా 190 వ దినోత్సవం, ఆలయ 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బాబా వారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్ముల సాంబశివరావు సాయి సేవకులు తులసి నాగలక్ష్మి సిహెచ్ లక్ష్మిలు సాయి మందిరంలో బాబా వారికి అఖండ సాయి నామ సంకీర్తనతో ప్రారంభించి, కాగడ హారతి,ధూప్ హారతి ఇచ్చి పుష్పాభిషేకం తోపాటు సామూహిక సత్యసాయి వ్రతాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాలు ముగింపు సందర్భంగా స్వామివారికి పవళింపు సేవ, మంగళ హారతులతో కార్యక్రమం ముగించారు ఈ సందర్భంగా జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనంతో జీవితం ధన్యం

### మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం శ్రీ మహాచండి దేవి అలంకరణతో దర్శనమిస్తున్న అమ్మవారిని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. అనంతరం ఉండవల్లి శ్రీదేవి మీడియాతో మాట్లాడుతూ... దసరా హిందువుల ముఖ్య పండగ అని చెప్పారు. దసరా పండుగ ప్రాశస్త్యం గురించి వివరించారు. మహిళ శక్తి కి అమ్మవారు ప్రతీక అని చెప్పారు. అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్రం వర్ధిల్లాలనీ, రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు రావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# రహదారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పరిధిలోని పలు రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ఆయా సమస్యలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన శనివారం అసెంబ్లీలో మాట్లాడుతూ జి.కొండూరు నుంచి గంగినేని వరకు రహదారి అభివృద్ధి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా నిలిచిందన్నారు. తెలంగాణ-ఏపీలను కలిపే ఈ ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.40 కోట్ల ఎన్.డి.పి నిధులు మంజూరు అయ్యాయని, దాదాపు 80 శాతం పనులు కూడా పూర్తి అయినట్లు పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తి అయ్యేందుకు ఆర్.డబ్ల్యూ.ఎస్ పైపులైన్ మార్చాల్సి ఉందన్నారు. తాగునీటి పైపులైను మార్పు చేసే క్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, ఆర్ అండ్ బి శాఖల మధ్య ఏర్పడిన సమన్వయ లోపంతో రహదారి అభివృద్ధి నిలిచిందన్నారు. దీన్ని పరిష్కరించాలని అన్నారు. అలాగే హావేలి ముత్యాలంపాడు వద్ద బుడమేరుపై శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మించాల్సి ఉందన్నారు. కందులపాడు నుంచి గణపవరం, అక్కడినుంచి విజయవాడ-విస్సన్నపేట రహదారి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. దీని అభివృద్ధికి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అసెంబ్లీలో పేర్కొన్నారు.

# సెల్ ఫోన్తో బిజీబిజీ

**పిల్లల్లో పెరిగిన స్మార్ట్ ఫోన్ వ్యసనం?**

**డి అడిక్షన్ సెంటర్లకు పెరుగుతున్న గిరాకీ?**

**సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగం.. కానీ?**

**యూట్యూబ్ సోషల్ మీడియా తదితర సైట్ ల ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న యువత?**



**(కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్, మేజర్ న్యూస్)**

దేశంలో కమ్యూనికేషన్ వ్యవస్థలో సెల్ ఫోన్ ఆగమనం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. దీనికి మన దేశమేమీ మినహాయింపు కాదు. సెల్ ఫోన్ అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ బాల్యంపై పడుతున్న వాటి ప్రభావం ఆందోళన కలిగిస్తోంది.

**సెల్ఫోన్తో యువత**

నాటికి పెరుగుతున్న యువ జనాభా అందుకు కారణం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం దేశంలో 2024 నాటికి 120 కోట్లకు పైగా ఫోన్ వినియోగదారులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో అత్యధికులు యువకుల ఇంటర్నెట్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలోని ఇంటర్నెట్ వినియోగదారుల్లో 50 శాతం మంది 12-29 ఏండ్ల మధ్య వయస్సున్నవారే. 79 శాతం మంది రోజులో కనీసం ఐదు గంటలు ఫోన్లు గడుపుతున్నారు. అంతేకాదు 52.6 శాతం మంది తమ తల్లిదండ్రుల ఫోన్లను ఉపయోగిస్తుండగా 40.2 శాతం మంది ఇంటర్నెట్ ఆధారిత సొంత ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్ ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, స్నాప్ చాట్ వంటి మాధ్యమాల్లో చాటింగ్ చేయడానికి 52.9 శాతం మంది పిల్లలు స్మార్ట్ ఫోన్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారని సర్వేలో తేలింది.

సెల్ ఫోన్ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం.

సెల్ ఫోన్ వినియోగం అనేది ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వివిధ అప్లికేషన్లు విద్యావనరులనుఅందుబాటులో తీసుకొచ్చాయి. అలాగే పట్టణ గ్రామీణ విద్య మధ్య అంతరాన్ని తగ్గించాయి. ముఖ్యంగా కోవిద్ సమయంలో అన్ని పాఠశాలలు శిక్షణ కేంద్రాలు ఆన్ లైన్ బోధనకు మారినందుకు ప్రతి ఒక్కరికి ఫోన్ అనువార్యమైంది. 2021 లో యూనిసెఫ్ జరిపిన ఒక అధ్యయనం ప్రకారం దేశంలోని 68 శాతం మంది పిల్లలు లాక్ డౌన్ సమయంలో రిమోట్ లెర్నింగ్ కోసం మొబైల్ పరికరాలను



ఉపయోగించినట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

**పిల్లల్లో పెరిగిన స్మార్ట్ ఫోన్ వ్యసనం**

**తల్లిదండ్రులు జాగ్రత్త పడకపోతే కష్టమే..**

యువత ఇటీవల అనేక నేరాలలో ముద్దాయిలుగా మారుతున్నారు.దీనిపై పరిశోధన చేస్తున్న పోలీసులు ఆశ్చర్యకరమైన విషయాలను ప్రకటిస్తున్నారు. అనేక నేరాలు యూట్యూబ్లో,సోషల్ మీడియా ద్వారా చూసి ఆ విధంగానే నేరాలు చేశామని నేరం చేసిన ముద్దాయిలు వారి అనుభవాలను పోలీసుల విచారణలో చెప్పటం మరింత దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. కళాశాల విద్యార్థుల నుండి హై స్కూల్ విద్యార్థులు కూడా ఇటీవల అనేక సందర్భాల్లో డ్రగ్స్ కు బానిసలు అయినట్లు సమాచారం. ప్రధానంగా యూట్యూబ్ సోషల్ మీడియా తదితర సైట్ ల ద్వారా డ్రగ్స్ కొనుగోలు డ్రగ్స్ దొరికే ప్రాంతాలు డ్రగ్స్ అమ్ముతున్న వ్యక్తుల వివరాలు బహిరంగంగా తెలుస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్నారులకు స్పష్టమైన అవగాహన కల్పించడంతోపాటు వారు ఏ సైటు చూస్తున్నారో గమనించాల్సిన అవసరం ఉంది.

**సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడానికి.....**

సాంకేతిక విప్లవం అద్భుత ఫలితాలను ఇస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో అనేక అద్భుతాలను రూపొందిస్తోంది. విద్యాపరమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఫోన్ అదే పనిగా వాడటం వల్ల పిల్లల్లో అనేక మానసిక సమస్యలు వస్తున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సెన్సస్ 2024 నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. సోషల్ మీడియా,గేమింగ్ యాప్ లకు వ్యసనపరులు కావడమే. ఈ మానసిక సమస్యలకు కారణం కంటి అలసట నిద్రలేమి లాంటి సమస్యలు సర్వసాధారణంగా ఉద్భవిస్తున్నాయి. శారీరక మానసిక దుష్ప్రభావాలతో పాటు సామాజిక అభివృద్ధిని కూడా ఫోన్లు ప్రభావితం చేస్తున్నాయి.ఒంటరితనానికి అలవాటు పడి సామాజిక నైపుణ్యాలను కోల్పోతుండడం ఆదోళనకరం, కొంతమంది తల్లిదండ్రులు సమయపాలనకు సంబంధించి కొన్ని నిబంధనలు విధిస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడం సవాలుగా మారుతున్నది.చాలామంది ఆన్లైన్లో అభ్యసనం మాటున అశ్లీలం వీక్షించి బంగారు భవితకు ఆదిలోనే సమాధి చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

**డి అడిక్షన్ సెంటర్లకు పెరుగుతున్న గిరాకీ...**

ఈ వ్యసనానికి అడ్డుకట్ట వేయవలసిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఎంతైనా ఉంది. అందుకు పెద్దల పర్యవేక్షణలో రోజు రెండు గంటల మించి ఫోన్లు వాడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతుల్యంగా బాధ్యతాయుతంగా ఉపయోగించడానికి ప్రోత్సహించడం ద్వారా పిల్లల అభ్యున్నతిపై ప్రతికూల ప్రభావాలను తగ్గించవచ్చు. డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడడంతో పాటు యువ జనాభా ఆరోగ్య శ్రేయస్సు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా తప్పనిసరి. సెల్ఫోన్ చెరలో బానిసలు అయిన చిన్నారులను బయటకు తీసుకురావడానికి అనేక పట్టణాల్లో డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. చిన్నారుల పాఠ్యాంశాలలో సెల్ఫోన్ వలన వచ్చే ఇబ్బందులను పాఠ్యాంశాలుగా ప్రవేశపెడితే కొంతమేర మార్పు వచ్చే అవకాశం ఉందని పలువురు మేధావులు భావిస్తున్నారు.

# అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తజనం








**జగన్మాత దర్శనానికి క్యూలైన్లలో వడివడిగా ముందుకు అడగలేస్తున్న భక్తులు**

**జై భవాని నామస్మరణతో మార్మోగుతున్న క్యూలైన్లు**

**ఏర్పాట్లపై భక్తజనం సంతృప్తి**

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా సాగుతున్నాయి. ఏడో రోజు శ్రీ మహా చండీ దేవి అవతారంలో దుర్గామాత ఆదివారం భక్తులకు దర్శనమిస్తున్నారు. సాధారణంగానే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే నవరాత్రి ఉత్సవాలు నేడు ఆదివారం కావడంతో ఉదయం 3 గంటల నుంచి భక్తజన సందోహం తాకిడి పెరిగింది. ఈరోజు భక్తజన సందోహం ఎక్కువగా ఉంటుందని ఊహించిన ఆలయ అధికారులు ఇంద్రకీలాద్రిపై విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవడంతో భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీస్ శాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు సాధారణ భక్తులకు అవసరమైన వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా ఏర్పాట్లు చేయడం విశేషం. సాధారణ భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వయంగా చూసేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రతిరోజు సాధారణ భక్తులతో కలిసి క్యూ లైన్‌లో వెళ్తున్నారు. భక్తుల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఎక్కడైనా ఏదైనా లోపం కనిపిస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. సోమవారం మూలా నక్షత్రం కావడంతో దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు సన్నద్ధమయ్యారు. అక్టోబర్ రెండవ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్టీఆర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) వీకే శీనానాయక్ లు ఎప్పటికప్పుడు సమీక్షించుకొని తగిన చర్యలు తీసుకుంటూ ఉండటంతో దేవాలయానికి విచ్చేసిన ప్రతి భక్తుడు సంతృప్తికర దర్శనం చేసుకుంటున్నారు.

## విజయవాడ ఉత్సవ్‌లో రామ్ మిరియాల మ్యూజిక్ మ్యాజిక్



**విజయవాడ, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో గొల్లపూడి – జక్కంపూడి రోడ్డులో ఏర్పాటు చేసిన విజయవాడ ఎగ్జిబిషన్ ఆదివారం సాయంత్రం సంగీత వాతావరణంతో సందడిగా మారింది. ప్రసిద్ధ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిరియాల తన బృందంతో కలిసి ఇచ్చిన లైవ్ మ్యూజిక్ కచేరీ ప్రేక్షకులను అలరించింది. హిట్ సాంగ్స్ తో పాటు ఉత్సాహభరితమైన బీట్స్‌తో ప్రేక్షకులను అలరించిన రామ్ మిరియాల గాత్రం ఎగ్జిబిషన్ వేదికను కాసేపు సంగీత మయం చేసింది. వేలాది మంది సందర్శకులు ఈ కచేరీని ఆస్వాదిస్తూ కరతాళధ్వనులతో ప్రోత్సహించారు. కుటుంబ సభ్యులతో తరలివచ్చిన సందర్శకులు ఆదివారం ఎగ్జిబిషన్ వేదికను పండుగ వాతావరణంగా మార్చారు.

**ఆసక్తిగా తిలకించిన ఎంపీ కేశినేని శివనాథ్..**

గొల్లపూడి ఎగ్జిబిషన్ లో ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, సుంకర అనిల్, తదితరులు ఆసక్తిగా తిలకించారు.



## అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

## ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం శ్రీ మహాచండి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆనందబాబు మీడియాతో మాట్లాడుతూ... ప్రజలందరి పై అమ్మవారి కరుణా కటాక్ష వీక్షణాలు ఉండాలని ఆకాంక్షించారు. ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివస్తున్న భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆనంద ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు డబుల్ ఇంజిన్ సర్కార్ కృషి






**దసరా వేడుకల సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహించడం అభినందనీయం.**

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

**విజయవాడ, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్లు ఏపీనీ ఆనంద ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. భవానిపురం పున్నమి ఘాట్ లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ కు ఆదివారం రాత్రి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దసరా వేడుకల సందర్భంగా విజయవాడ ఉత్సవ్ పేరిట పెద్ద ఎత్తున సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోద భరిత కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని, ఈ ఉత్సవానికి శ్రీకారం ఎంపీ కేశినేని శివనాథ్ కు అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు. ప్రతి జిల్లాలోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించాలని పేర్కొన్నారు. చంద్రబాబు ఆలోచనలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భాజపా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ ను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ విజయవాడ నగరానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో చేపట్టిన విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ సహకారంతో విజయవాడ ఉత్సవ్ ను ప్రతి ఏటా నిర్వహిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ప్రముఖ శాస్త్రవేత్త, డిఫెన్స్ ఎండ్ సైన్స్ ప్రభుత్వ సలహాదారుడు సతీష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో విజయవాడ పరిసర ప్రాంతాల్లో డిఫెన్స్ కు సంబంధించి పెద్ద ఎత్తున పరిశ్రమ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ లో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను స్వయంగా తిలకించే అవకాశం లభించడం అదృష్టంగా భావించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విజయవాడ ఉత్సవాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో మలుమూలల నుంచి తరలివచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాలను ఆస్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. ఏపీ పొల్యూషన్ కమిషన్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ విజయవాడతో తనకు నాలుగున్నర దశాబ్దాల అనుభవం ఉందని, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ధృవీకరణ పత్రం తో సంతకం అందజేసినట్లు చేసినట్లు తెలిపారు. యనమలకుదురు శివాలయం సమీపంలో భవాని ద్వీపం తరహాలో శివాని ద్వీపంగా అభివృద్ధి చేస్తే నగరానికి మంచి ఆకర్షంగా ఉంటుందని ఆయన సూచించారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ వేదికలపై ఎంపీ కేశినేని శివనాథ్ అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా మరింత ముందుకు పోతుందని పేర్కొన్నారు. తుని ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ వంటి ఎన్నో కార్యక్రమాలు భవిష్యత్తులోనూ చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తను పాల్గొని అవకాశం కలగటం సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంపై సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారని తెలిపారు. నిర్వాహకులను అభినందించడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ప్రకటించారని పేర్కొన్నారు.



# క్రీస్తు చూపిన మార్గంలోనే నడవాలి

గ్రామ సంక్షేమం కోసం పెద్దలు ప్రతిష్ఠించిన శిలువ

ఆ నాటికి నుంచి ప్రతి ఏటా శిలువ పండగ మన ఆనవాయితీ

గట్టు మీద పండగలో రెవ యాంద్రాతి రాజు






**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** గుమ్మడిదుర్రు గ్రామంలో ప్రతీ ఏటా సిలువ పండగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుమ్మడిద్దుర్రు పరిశుద్ధ పౌలు సీఎస్ఐ దేవాలయం సంఘము రెవ యాంద్రాతి రాజు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో గట్టు మీద సిలువ పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ సిలువ పండుగ జరుపుకోవడం అనవహితీగా వస్తోందన్నారు. ఈ సంవత్సరం కూడా గ్రామ క్షేమం కొరకు, సంఘ క్షేమం కొరకు సిలువ చెంత భక్తులు ప్రార్ధించారని ఆయన గుర్తుచేశారు. క్రీస్తు సర్వ మానవాళి కొరకు సిలువలో మరణించి, సర్వమానవాళిని పాపవిముక్తులను చేశారు అని చెప్పారు. అందరూ క్రీస్తు ప్రభువు చూపిన మార్గములో నడవాలని సందేశం చెప్పారు. గ్రామంలో పెద్దలు గట్టు మీద సిలువను ప్రతిష్టించిన అప్పటి విషయాలను వారికి గుర్తుచేశారు. అంతే కాకుండా ఆనాటి నుంచి ఈ నాటి వరకు గ్రామ పెద్దలుగా ఉన్న వారి సహకారం మరవలేనిది కొనియాడారు. ఈ సిలువ పండుగలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. వచ్చిన ప్రతీ ఒక్కరికి అన్నదానం ప్రత్తిపాటి బెంజిమెన్ వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సిలువ పండుగలో స్థానిక సంఘ కౌన్సిల్ నెంబర్ నక్క ఆనందరావు, పెద్దలు, స్త్రీలు, యువకులు, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిని సందర్శించిన జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** దేవీనవరాత్రుల సందర్భంగా మైలవరం కోట మహాలక్ష్మి దేవిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ. అనంతరం మైలవరంలోని వివిధ మండపాల వద్ద దుర్గాదేవి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం టౌన్ ఉపాధ్యక్షులు జీవి రవితేజ,మండల కమిటీ సభ్యులు కూసుమంచి కిరణ్ కుమార్,మాదాసు సుబ్బారావు,అక్కల సత్యనారాయణ, జనసైనికులు బచ్చు ఓంకార్,కళ్యాణ్,పెద్దారపు శ్రీ సాయి కృష్ణ,మహేష్ వివిధ కమిటీ సభ్యులు ఆంజనేయులు మేస్త్రి,కరెడ్ల సీతయ్య ప్రసాద్, సాగావెం కటేశ్వరరావు,బిటిఎస్,కంచన పాండురంగారావు,ప్రత్తిపాటి కిరణ్ పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం రోజున రద్దీకి తగ్గట్లు భారీ ఏర్పాట్లు



ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు

ఉచితంగా పంపిణీ చేసేందుకు రెండు లక్షల చిన్న లడ్డూలు

మంచినీటి బాటిళ్ళు, పాలు, బిస్కెట్లు వంటి వాటిని అదనంగా సిద్ధంగా ఉంచిన అధికారులు

ఏర్పాట్లపై మంత్రుల బృందం, అధికారుల సమీక్ష

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కీలక ఘట్టమైన మూలానక్షత్రం రోజున భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించేందుకు చేసిన ఏర్పాట్లపై మంత్రుల బృందం ఆదివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమావేశమై సమీక్ష నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. మూలా నక్షత్రం రోజున అమ్మవారి దర్శనానికి పెద్దఎత్తున తరలివచ్చే భక్తుల కోసం చేసిన ఏర్పాట్లపై చర్చించారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనానికి రాత్రి 11 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో దర్శనం కోసం పంపే ఏర్పాటు చేశామని గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని హోల్డింగ్ ఏరియాలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు వెల్లడించారు. భక్తులు సహకరిస్తే అందరికీ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం అమ్మవారిని 2 లక్షల పైచిలుకు భక్తులు దర్శనం చేసుకుంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. క్యూలైన్లు సజావుగా సాగేలా, అమ్మ దర్శన భాగ్యం త్వరితగతిన లభించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మంచినీటి బాటిల్లతో పాటు పాలు, బిస్కెట్లు వంటి వాటిని అదనంగా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఎంతమంది వచ్చినా కోరినన్ని లడ్డూలు అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల సంఖ్యను పెంచడం జరిగిందని.. పారిశుద్ధ్య చర్యలకు అదనపు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రకాశం బ్యారేజ్ కి వరద నీరు పోటెత్తుతున్న నేపథ్యంలో ఘాట్ల వద్ద తీసుకున్న చర్యలు పైనా చర్చించారు. జల్లు స్నానాలు చేసేందుకు భక్తులకు కల్పించిన సౌకర్యాలను వివరించారు. రేపు భక్తుల రద్దీ దృష్ట్యా చిన్న చిన్న ఆంక్షలు పెడుతున్నామని.. ఆర్జిత సేవలకు వచ్చే వారు నిర్ణీత గడువు లోగా చేరుకోవాలని ఆలయానికి సంబంధించిన వాహనాల్లోనే కొండపైకి వచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. అందరికీ అమ్మ దర్శన భాగ్యం కల్పించేందుకు అన్ని శాఖలతో కలిసి సమన్వయంతో ప్రణాళిక పనిచేస్తున్నామని చెప్పారు.

## అమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రులలో ఏడవ రోజైన ఆదివారం శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మ వారిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దర్శించుకున్నారు. ప్రధాన కార్యదర్శికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అ మ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపం లో వేద పండితులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వేదాశీర్వచనం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఈవో శీనానాయక్ సిఎస్ విజయానంద్ కు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.

## గన్నవరం విమానాశ్రయంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఘన స్వాగతం



**గన్నవరం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** విజయవాడలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కర్ణాటక ఉప ముఖ్య మంత్రి డీకే శివకుమార్ ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు సుంకర పద్మశ్రీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శివకుమార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు బయలుదేరి వెళ్లారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999